కర్నూలు । నంద్యాల
వార్త
8 జూలై, 2024 సోమవారం పేజీలు 4

# శ్రీశైల మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం



**శ్రీశైలంప్రాజెక్టు,జూలై07,ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. వేసవికాలం సెలవులు ముగింపు వస్తున్న క్రమంలో భకు_లు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దీతో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

# బస్టాండ్‌లో నేరేడు పళ్ల వ్యాపారం..!

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..
- నల్లనేరేడు పళ్ల వ్యాపారులతో కిక్కిరిసిన బస్టాండ్..
- బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేందుకు వీలుకాని పరిస్థితి..
- పట్టించుకోని అధికారులు..



**కోసిగి, జూలై 7, ప్రభాతవార్త**
బస్సులను నిలిపేందుకు ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో వ్యాపారాలు చేస్తుండడంతో అది కాస్త సంతమార్కెట్‌ను తలపిస్తోంది.. కోసిగిలో ఉన్న బస్టాండ్‌లో నల్లనేరేడు పండ్లు అమ్ముకునే వ్యాపారులతో ప్రతిరోజు ఉదయం కిక్కిరిసి పోతోంది.. దీంతో బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేందుకు అవకాశమే లేకుండా పోతోంది.. ముఖ్యంగా బస్టాండ్ నందు వ్యాపారం కోసం వచ్చిన ద్విచక్ర వాహనాలతోనిండిపోవడం జరుగుతోంది..బస్సులు లోపలికి వచ్చేందుకు వాహనాలను అడ్డంగా ఉంచుతుండడంతో అటు ప్రయాణికులు ఇటు బస్సులు నిలిపేందుకు చోటు లేకుండా పోతోంది.. ఒకవేళ బస్సు హారన్ కొడితే వాహనాలని తీయకపోవడమే కాకుండా బస్సు డ్రైవర్‌పైనే చిందులు తొక్కుతున్నారు.. బస్టాండ్‌లో కూర్చోడానికి కూడా ప్రయాణికులకు అవకాశమే లేకుండా పోతోంది..ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రయాణికులపైకి దూసుకుపోతున్నారు..గతంలో ఓసారి నల్లనేరేడు పళ్లను తొక్కి ఒక వృద్ధుడు కింద పడడంతో కాళ్లు విరిగిపోయయి..ఉదయం 6.30 గంటల నుండి 9 గంటల వరకు బస్టాండ్ అంతా ఈ వ్యాపారులతోనే కిక్కిరిసి ఉంటుంది..వ్యాపారం చేసుకున్న తరువాత బస్టాండ్ అంతా అపరిశుభ్రంగా నెలకుంటుంది..వాహనాలు బస్టాండ్‌లో నిలిచి ఉండడంతో కొన్నికర్ణాటక బస్సులు బస్టాండ్ బయటనే నిలుస్తు అలాగే వెళ్తుండడంతో ప్రయాణికులకు బస్సులు మిస్ అవుతున్నాయి.. దీంతో గంటల తరబడి వేరే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు..ఇక కూర్చోడానికి వీలులేకుండా బస్టాండ్‌ను వ్యాపారులే అక్రమిస్తుండడంలో చేసేది లేక ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి బస్టాండ్‌ను సంతమార్కెట్ చేస్తున్న వారిని నివారించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు..



# పక్కాగా.. ఉచిత ఇసుక..!

: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రణాళిక
: నేటి నుంచి అమలు
: ఇసుక మాఫియాకు చెక్

**కర్నూలు, జూలై 07, ప్రభాతవార్త :** ఏపీ ప్రభుత్వం ఇసుక మాఫియాకు చెక్ పెడుతోంది. గత ప్రభుత్వ నిర్ణయాల ప్రక్షాళన కొనసాగిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన ఇసుక విధానం అమలుకు నిర్ణయించారు. ఇసుక ఉచితంగా ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించింది. సోమవారం నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. గతంలో ఈ విధానం పైన విమర్శలు రావటంతో ఈ సారి ప్రభుత్వం పక్కగా అమలుకు నిర్ణయించింది. రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించడానికి రంగం సిద్ధమైంది. ఈ విధానంలో వినియోగదారులు గనుల శాఖకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, ఇసుకను మనుషులతో తవ్వి తీయించి, లారీల్లో లోడ్ చేయించి, తిరిగి డిపోలకు తరలించినందుకు గనుల శాఖకు కొంత ఖర్చవుతుంది. దీన్నే నిర్వహణ (ఆపరేషనల్) వ్యయంగా పిలుస్తారు. రీచ్‌లు, డిపోలకు మధ్య ఉండే దూరాన్ని బట్టి ఈ ఫీజులను ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీ1–కేటగిరీ ఇసుక రీచ్‌లే ఉన్నాయి. వీటిల్లో యంత్రాలను ఉపయోగించరు. మనుషులే ఇసుక తవ్వి ట్రాక్టర్ లేదా లారీల్లో లోడ్ చేస్తారు. దీనికయ్యే ఖర్చులతో పాటు రీచ్ నుంచి డిపోకు ఇసుకను తరలించడానికి అయ్యే రవాణా చార్జీలను కూడా వినియోగదారులే భరించాలి. జిల్లా కలెక్టర్లు, గనుల శాఖ అధికారులతో కూడిన జిల్లా ఇసుక కమిటీలు ఈ ఫీజులను నిర్ణయించను న్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 83 బీ1–కేటగిరీ రీచ్‌ల పరిధిలో ఇసుక డిపోలున్నాయి. ఇవి 18 జిల్లాల్లో ప్రతిమ ఇన్‌ఫ్రా, 8 జిల్లాల్లో జీసీకేసీ కంపెనీల నియంత్రణలో ఉన్నాయి. ఆ కంపెనీల ప్రతినిధుల సమక్షంలో గనుల శాఖ అధికారులు ఇసుక నిల్వలను తనిఖీ చేశారు. మొత్తం 43 లక్షల టన్నుల ఇసుక ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. డిపోల్లో ఉన్న ఈ ఇసుకను సోమవారం నుంచి ప్రజలకు ఉచితంగా అందించనున్నారు. రోజుకు ఒక్కొక్కరికి సగటున 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా చేయాలని విధివిధానాల్లో పొందుపరిచారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ ప్రజలే నేరుగా డిపో వద్దకు లారీ, ట్రాక్టర్, ఎడ్ల బండి వంటి వాహనాలు తీసుకొని వచ్చి ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఇసుక అవసరం ఉన్నవారు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకునే ఏర్పాటు కూడా చేయను న్నారు. నిర్వహణ చార్జీలు, ఇంకా గ్రామ పంచాయతీలకు ఇచ్చే రూ.88 ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించేలా నిబంధన తీసుకురాను న్నారు. డిపో పరిధిలో గ్రామ, వార్డు సెక్రటేరియట్ల సిబ్బంది సేవలను వినియోగించుకో నున్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం తదితర యాప్‌ల ద్వారా ఫీజు చెల్లింపులు జరిపేలా జిల్లాల వారీగా ప్రత్యేక బ్యాంకు ఖాతాలు సిద్ధం చేస్తారు. ఇదిలాఉంటే, ఉచిత ఇసుక విధానంలో ప్రైవేటు అమ్మకాలను నిషేధించనున్నట్లు తెలిసింది. ఇసుక అవసరం ఉన్నవారు నేరుగా తమ ఆధార్ కార్డు, ఫోన్ నంబరు వివరాలను జతచేసి డిపో ఇన్‌చార్జి వద్ద ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి. గృహ నిర్మాణరంగం,

• వివరాలు 2లో




ఇసుకను ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం పక్కాగా ప్రణాళిక రూపోందించింది. అక్రమార్కుల బెడద లేకుండా ప్రజలకు ఇసుక అందించేకు చర్యలు తీసుకుంది. సోమవారం నుంచి అమలు కానున్న ఈ విధానం సక్సెస్ అవుతుందా..? లేక నాయకులు మళ్లీ ఇసుక మాఫియాను తయారు చేస్తారా అనే విషయంపై అనుమానాలున్నాయి. అయితే ముఖ్యమంత్రి చంద్రమబాబు నాయుడు తీసుకున్న ప్రతిష్ఠాత్మక నిర్ణయం కావడంతో అమలులో సమస్యలు ఉండకపోవచ్చుననే వాదన విన్పిస్తోంది. నెల రోజులలో ఉచిత ఇసుక పంపిణీ విషయం హిట్టా.. ఫట్టా తేలిపోనుంది.

## హైవే విస్తరణకు రూ 8242కోట్లకు కేంద్రం ఆమోదం

: సంగమేశ్వరం-అత్మకూరు రోడ్డుకు మహర్ధశ



**నంద్యాల, జూలై7, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటుకు అబివృద్ధి పనులకు బీజము పడుతుంది. అటు పోలవరము ఇటు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి కంపెనీ ఉత్సాహం చూపుతుండగా మరో పక్క కేంద్రము అన్ని విదాలుగా ముందుకు నడిపించేందుకు ఉరకలు వేస్తుంది.అందులో బాగంగా గత 5 ఏళ్లపాలనలో అన్ని విదాల చితికి పోయిన ఎపిని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు నారాచంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లో కంకనము కట్టుకున్నారు దానికి కేంద్రము కూడా అన్ని విదాల మద్దత్తు ఇస్తుంది.ఎపిలో రోడ్డు 5 సంవత్సరాల నుండి చాలాహీన స్తిలో ఉన్నాయి. వాటిని మరమ్మత్తు_ఉ చేయాలని ఎపి రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్ని విదాలుగా శ్రమిస్తుండగా ఈ శాఖ బాగు కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పూర్తిగా కంకనము కట్టుకున్నారు. దాని పలితమే ఎపిలో హైవే నిర్మాణము కోసం కేంద్రము ఏకంగా రూ 8242కోట్లు మంజూరుకు గ్రీనర్ సిగ్నల్ ఇచ్చింది. ఎపివ్యాప్తంగా ఉన్న హైవేలను అబివృద్ధి చేయాలనే సంకల్పముతోనే కేంద్రము ఈ నిదులు విడుదల చేసింది. హైవే నిర్మాణల్లో బాగంగా కర్నూలు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రము మీదుగా హైవు ఏర్పాటుకు చేస్తు కోస్తాల జిల్లాలకు కలిపై రోడ్డుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రాయలసీయలో జిల్లాలో అతిముఖ్యమై హైవేలను కలిపై కర్నూలు కపడ హైవేకు కూడా కేంద్రము పచ్చజెండా ఊపింది.అలాగే వెనుక బడిన జిల్లాగా పేరొందిన అనంతపురము జిల్లాను కలుపుతూ గోరంట్ల హిందుపురము కూడా ప్రాదాన్య ఇచ్చింది. అలాగే కర్నూలు కపడ బార్డరును కలుపుతూ చాగలమర్రి మీదుగా వేంపల్లి ప్రొద్దుటూరు హైవేకు పచ్చజెండఊపింది.అలాగే వైయస్‌అర్ జిల్లాను అబివృద్ధి చేయడానికి ముద్దనూరు పులివెందుల మీదుగా బికోతంతపల్లి వరుకు హైవే ఏర్పాట్లుకు ఒకే చెప్పింది.అలాగే కోనసీమ జిల్లాకు కలుపుతూ పెడన నూజివీడు -విచ్చన్నపేట హైవేకు కూడా కేంద్రము అమోద ముద్ర వేసి ఒది.వీటి అన్నిందికి కలిపి ఏకంగా 8242కోట్లు మంజూరుకే కేంద్రము అమోద ముద్ర వేసింది. అందులో బాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో సంగమేశ్వరము -మీదుగా అత్మకూరు హైవేకు రూ 776కోట్లు, కొండేమోదు-పేరేచ్ల హైవేకు రూ 1032కోట్లు, అనంతపురముఎ జిల్లాలోని గోరంట్ల-హిందూపురము హైవేకు రూ 808కోట్లు, నంద్యాల -కర్నూలు కడప బార్డర్ వరకు హైవేకురూ 691కోట్లు అలాగే వైయస్‌అర్‌ఖ జిల్లాలో అతిముఖ్యమైన హైవే అయిన వేంపల్లి-ప్రొద్దుటూరు నంద్యాల జిల్లాబార్డర్ అయిన చాగలమర్రిని కలిపై హైవేకు రూ 1321కోట్లు ఉత్తరాంధ్రను అబివృద్ధి చేసే దిశగా విశాఖ-బౌధర్ హైవేకు రూ 935కోట్లు అలాగే వైయస్‌అర్ జిల్లాఒనే ముద్దనూరు పులివెందుల మీదుగా.బి.కొత్తపల్లె హైవేకు రూ 108కోట్లు పెడవ-నూజివీడు-విచిన్నపేట హైవేకు రూ 1600కోట్లు విడుదలకు కేంద్రము ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది.దీనితో ఎపిలో అస్తవ్యస్తగా ఉన్న రోడ్లకు తెలుగు దేశం ప్రభుత్వ ఏర్పాటు అయిన 30 రోజుల్లోనే మహర్దశ ఏర్పడింది.

## సర్వమత ప్రార్థలతో బాధ్యతలు చేపట్టిన కలెక్టరు

: జిల్లా సమగ్రాబివృద్దికి శాయశక్తుల కృషి- కల్టెరు రాజకుమారి



**నంద్యాల, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి**
నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడముతో నంద్యాల జిల్లా కలెక్టరుగా రాజకుమారిని ప్రభుత్వం నియిమించడముతో అమె సర్వమత ప్రార్థనలతో అదివారము ఉదయం బాద్యతలు స్వీకరించారు అనంతకు మునుపు అమె స్టేట్ అథితిగృహమునకు చేరుకోగా జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమారెడ్డి డిఅర్‌ఓ పద్మజ,అర్‌డిఓ మల్లికార్జున పోలీసులు ఉన్నతాది కారులు కలెక్టరుకు పుష్పగుచ్చము అందించి స్వాగతము పలికారు. అనంతరమ సర్వమత ప్రార్థనలతో అమె కలెక ్టరుగా బాద్యతలుస్వీకరించారు. అనంతరము కలెక్టరు మాట్లాడుతూనంద్యాల జిల్లా సమగ్ర అబివృద్ధికి తాను శామశక్తుల శ్రమిస్తానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ అబివృద్ధి పథకాలను సమర్ధవంతముగా అమలు చేసి జిల్లా అబివృద్ధికి తోడ్పాటు అందిస్తాని చెప్పారు. ప్రజలు ప్రజాప్రతినిదులు అదికారులు స్వచ్ఛంద సంస్థలు మీడియా అందరినీ సమన్వయం చేసుకుని జిల్లా సమగ్రత అబివృద్దికి తన శాయ శక్తుల కృషి చేస్తాని కలెక్టరు రాజకుమారి అన్నారు. అలాగే ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిస్కరించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటునన్నారు.జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిస్తానని చెప్పారు. నంద్యాల జిల్లా లాంటి మంచి జిల్లాకు రావడము చాలా శుభ పరినామామన్నారు.కలెక్టరుగా మొట్టమొదటి పోస్టు అని అమె చెప్పారు. ఈ ప్రాంతములో పని చేసేందుకు సంతోషముగా ఉందని తనను ఈ జిల్లా ఎంపిక చేసిన ప్రభుత్వంనకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భముగా ప్రత్యేర దన్యవాదలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అశయాలకు అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ అబివృద్దికి పాటు పడతానిని కలెక్టరు చెప్పారు. అన్ని శాఖలను సమన్వయంయ చేసుకుని ప్రభుత్వ ప్రాదాన్యేత అంశాలను క్షేత్రస్థాయిలోకి విస్త్రతతంగా తీసుకెళ్లి అబివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. నంద్యాల జిల్లా జియోగ్రాఫికల్ ప్రొఫైల ఇక్కడి పసరిస్థితునలు పరిశీలించాని వ్యవాపాయ వ్యవసాయ అనుబంద రంగాలు ఇరిగేషన్ పరిశ్రమలు టూరిజయం తదితర అన్ని సెక్టార్లల్లో ప్రస్తుము ఉన్న పరిస్థితులను అకలింపు చేసుకుని మరింత అబివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించి అ మేరకు చర్యలు తీసుకుంటానని అమె తెలిపారు.అన్నింతరము కల్టెరు కార్యాలయంలోని వదీడియో కాన్ఫరె న్సు హాల కమాండ్ కంట్రోల్ రూమ్ అన్ని సెక్షన్ విభాగాలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుండి ఉచిత ఇసుక.. అందుబాటులోకి..!

- టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, జూలై 7, ప్రభాతవార్తః**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని అమలుకు శ్రీకారం చుట్టారని ఈవిధానం నేటి నుండి అమలులోకి తీసుకురానున్నారని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు పి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ బస్తిపాటి నాగరాజులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అనుచరులతో వాగులు, వంకలు, నదులు అనే తేడా లేకుండా మొత్తం ఇసుకను తవ్వేసి లక్షలాది కోట్ల మేరకు సొమ్ముచేసుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే గత ప్రభుత్వం జారీచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేశారన్నారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని అమలు చేసి అసంఘటిత కార్మికులకు ఊరట కల్పించారని కేవలం రూ.335లు చెల్లించి ట్రాక్టర్ ఇసుకను తీసుకెళ్లె వీలు కల్పించారని అలాగే వాగులు, వంకల నుండి ఎండ్ల బండ్ల ద్వారా ఇసుకను అవసరానికి తగినమేరకు తీసుకెళ్లె అవకాశం కల్పించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు వై నాగేశ్వర్‌యాదవ్, కె నాగేంద్ర, కెయి సుబ్బారెడ్డి, పి రవికుమార్, కె పరమేష్, దాశెట్టి శ్రీను, ఎస్ ముంతాజ్, పి హనుమంతరావు చౌదరి, ఎల్‌వి ప్రసాద్, గట్టు తిలక్, బేత కృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తారంగా.. వర్షాలు..!

: బంగాళఖాతంలో అల్పపీడనాలు
: అనుకున్న వర్షపాతం నమోదవుతుంది
: ఈ వర్షాలు అన్నదాతలకు కలిసివస్తాయి.




**కర్నూలు, జూలై 07, ప్రభాతవార్త :** నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించినప్పటికీ అనుకున్న స్థాయిలో జూన్ నెల వర్షపాతం నమోదవలేదు. చాలా ప్రాంతాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. వాతావరణం వేసవికాలంలా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ శుభవార్త వినిపించింది. గత నెలలో అనుకున్న స్థాయిలో వర్షపాతం నమోదవలేదు. రాష్ట్రమంతటా ఎండలు మండిపోతున్నాయి. ఇటువంటి తరుణంలో వాతావరణశాఖ ఆంధ్రప్రదేశ్ కు చల్లటి శుభవార్తను వినిపించింది. ఈ నెలలో బంగాళాఖాతంలో వరుసగా మూడు అల్పపీడనాలు ఏర్పడబోతున్నట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

జులై నెలలో ప్రతిచోటా జూన్ నెలకంటే అధికంగా వర్షపాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వర్షాలు అన్నదాతలకు కలిసివస్తాయని భావిస్తున్నారు. 5వ తేదీన ఏర్పడిన అల్పపీడనం తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈనెల ఐదోతేదీన అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఏపీ తీరంలో సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించింది. ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారుతుందని, ఆది, సోమవారాల్లో ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు, మిగతా ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వానలు పడతాయని పేర్కొన్నారు. ఈనెలలోనే మరో రెండు అల్పపీడనాలు ఈ అల్పపీడనానికి తోడు ఈనెల 15వ తేదీన బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడి, రాష్ట్రం వైపుగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనితర్వాత 23వ తేదీన కూడా మరో అల్పపీడనం ఏర్పడి అది వాయుగుండంగా మారుతుందని, అది కూడా ఏపీవైపు వస్తుందని భావిస్తున్నారు. బంగాళాఖాతంలో వరుసగా ఆవర్తనాలు ఏర్పడి అవి అల్పపీడనాలుగా మారడం జరుగుతోందని, వీటి ప్రభావంతో జులై నెలలో విస్తారంగా వర్షాలు కురియబోతున్నాయని అధికారులు చెప్పారు. అధిక వర్షపాతాన్ని నమోదు చేసే అవకాశం ఉందని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఈ వానలవల్ల రైతులకు మేలు కలగనుంది.

గుజరాత్–కర్ణాటక తీరం వెంబడి విస్తరించిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, దక్షిణ కోస్తా జిల్లాలతోపాటు రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వెల్లడించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. బలమైన ఈదురు గాలులుదీని ప్రభావంతో ఏలూరు, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గంటకు 30 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, పిడుగుల పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.
విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు పడటంతోపాటు తేలికపాటి వానలు పడతాయి. ఈరోజు రాత్రికి తిరుపతిలో భారీ వర్షాలకు అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

## మహానందీశ్వరుని దర్శించుకున్న కలెక్టరు దంపతులు



**నంద్యాల, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లాకు కలెక్టరుగా బదలీపై వచ్చిన రాజకుమారి దంపతులు స్థానిక చర్చిలో ప్రార్థనలు అనంతరము మహానందీశ్వరి దర్శించుకున్నారు. నంద్యాల కలెక్టరుగా బాద్యతలు చేపట్టిన కలెక్టరు రాజకుమారి ద ంపతులు అదివారము సాయంత్రము స్థానిక చర్చిలో ఫాదర్ల అశీర్వాదము అనంతరము మహానంది దేవాలలయంకు చేరుకున్నారు. అక్కడ కలెక్టరు దంపతులకు పూర్ణకుంబాబిషేకముతో అహ్వానము పలికారు అనంతరము అలయ వేద పండితులు దంపతలకు ప్రత్యేకంగా పూజలు చేశారు అన ంతరము రాష్ట్కట న్యాయశాక మంత్రి యన్‌యండి ఫరూక్‌ను మర్యాద పూర్వకముగానంద్యాల అథితి గృహములో కలివారు.



# ఎద్దుల కాటన్ షోరూమ్ ప్రారంభించిన హీరో సుమన్

: అధిక సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు
: రాష్ట్రంలో ఎన్‌డిఏ పరిపాలన ప్రజలకు ఎంతో మేలు
: ఎద్దుల మహేశ్వరరెడ్డి కుటుంబాని అభినందించిన హీరో సుమన్
: చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రంలో సినీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేయాలి



**ఆత్మకూరు జూలై07,ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాలలో అతి తక్కువ ధరలతోనే విక్రయాలు జరుపుతే మార్కెట్ రంగంలో వస్త్రా వ్యాపార రంగంలోనే ముందుకు వెళ్తున్న రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎద్దుల కాటన్ చైర్మన్ మహేశ్వరరెడ్డి కుటుంబం అందిస్తున్న సేవలు మరవలేనివి అని ప్రముఖ తెలుగు సినిమా హీరో సుమన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎద్దుల కాటన్ వస్త్రాలయ షోరూమ్‌ను ప్రారంభించారు. ముందుగా అభిమానులు సుమన్‌ను చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. షోరూమ్‌లో 31 రకల వస్త్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రతి నియోజకవర్గంలోని పట్టణాలలో ఇలాంటి షోరూమ్‌లు ఏర్పాటు చేయడం హర్శించదగ విషయమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 25షోరూమ్‌లను ప్రారంభించే విదంగా ఆ సంస్థ చైర్మన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సూర్యగార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజకీయాల కన్న భారతదేశంలో రాజకీయం ఎంతో మేలు అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడంతో ప్రజలకు సుపరిపాలన కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు. దేశ రాజకీయాలలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలకు కేంద్ర మంత్రివర్గ పదవులో తక్కువ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేసే విదంగా ముందుకు రావాలని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎద్దుల కాటన్ షోరూమ్‌ల ద్వారా ప్యామిలి కుటుంబానికి 10శాతం రాయితితో అతి తక్కువ దరలకే నూతన వస్త్రాలను అందుబాటులోకి తెచ్చి నేడు వ్యాపార రంగంలో అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్న ఎద్దుల కాటన్ చైర్మన్ మహేశ్వరరెడ్డి కుటుంబాని సినిమా హీరో సుమన్ మరోసారి మీడియా ముందు ప్రతే ్యకాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల కాటన్ డైరెక్టర్‌లు సత ్యరెడ్డి, సూర్యరెడ్డి, కుటుంబ సభ్యులు, ఆత్మకూరు ప్రాంత సుమన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వర్గీకరణ కోసం అలుపెరుగని 30 ఏళ్లుగా పోరాటం..

– వందగల్లులో ఎంఆర్‌పియస్ ఆవిర్భావ దినోత్సవం..



**వందగల్లు(కోసిగి), జూలై 7, ప్రభాతవార్త**

ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు నాయకత్వంలో 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేయడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు దుర్గప్ప మాదిగ అన్నారు.. ఆదివారం మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో ఎంఆర్‌పియస్ 30వ ఆవిర్భవ దినోత్సవాన్ని ఎంఆర్‌పియస్ మండల అధ్యక్షులు చింతకుంట సామేల్ అధ్యక్షతన జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎంఆర్‌పియస్ మండల అధికార ప్రతినిధి వందగల్లుమొండి నరసింహులు మాదిగ అధ్యక్షతన గ్రామంలో తప్పట్ల మధ్య దండోరా వేస్తూ ఎంఆర్‌పియస్ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం దుర్గప్ప, సామేల్‌లు మాట్లాడుతూ ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు మంద కృష్ణష్ణా మాదిగ 1994 జూలై 7వ తేదినప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో కేవలం 20 మందితో దీనిని స్థాపించడం జరిగిందన్నారు.. కాగా దాదాపు 30 సంవత్సరాలుఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తునే ఉన్నప్పటికి ఏ ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణ చేయక మాదిగలకు అన్యాయం చేసిందన్నారు.. అయితే భారత జాతి పిత బిఆర్ అంబేద్కర్ ఏర్పరిచిన రిజర్వేషన్లు మాత్రం అరకొరగా కొనసాగుతున్నాయన్నారు..మాదిగలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మాణం చేసి వెంటనే పార్లమెంట్‌కు ఆమోదం కోసం పంపాలన్నారు..పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి అణగారిన వర్గాల కుల నిర్మూలనక వివక్షతకు గురికాకుండా చేయాలని డిమాండ్ చేసారు. కాగాఈ సారి కేంద్రంలో గెలిచిన నరేంద్రమోడీ ప్రభుత్వంతో మంద కృషా ్ణ మాదిగ సత్సంబంధాలు ఏర్పరుచుకున్న నేపథ్యంలో కనీసంఈ సారి కేంద్రంలో జరిగే పార్లమెంట్ సమావేశాలలో ఈ ఎంఆర్‌పియస్ బిల్లును ప్రవేశపెట్టి మంజూరు చేసేందుకు కృషి చేయాలనిడిమాండ్ చేసారు.. ఈ విషయంలో వ్యవస్థాపకులు కృషా ్ణ మాదిగ కూడా పార్లమెంట్ సమావేశాలకు వెళ్లాల్సి ఉందన్నారు.. అంతకంటే ముందుగా బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడి ఉరుకుందప్ప, ఈరన్న, తిమ్మయ్య, తిక్కస్వామి, లింగన్న, హనుమంతు, ఎం.అంజినేయ మహిళలు, తదితరులుపాల్గొన్నారు..

## పక్కాగా ఉచిత ఇసుక..!

(మొదటి పేజీ తరువాయి ) :

ప్రభుత్వ అవసరాల కోసమే ఇసుక ఇవ్వనున్నారు.

ఇసుక డిపో వద్ద ఇసుక లోడింగ్ చేయుటకు మొదట వచ్చు వాహనమునకు క్యూ లైన్ ప్రకారం మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. రవాణా సమయమున, డిపో నందు జారీ చేసిన రాయల్టీ రవాణా పత్రమును వాహనము నందు అన్ లోడ్ చేయు వరకు ఉంచుకొనవలెను. రాయల్టీ రవాణా పత్రములో కనబరిచిన పరిమాణము కంటే ఎక్కువ మోతాదులో ఇసుక రవాణా చేసిన ఎడల, టన్నుకు రూ.2,000/- చొప్పున జరిమానా విధించబడును. నిబంధనలను అతిక్రమించి ఇసుక బ్లాక్ మార్కెటింగ్, అనధికారిక నిల్వ చేసిన ఎడల సంబంధికుల పైన రూ.2,00,000/- జరిమానా మరియు 2 సంవత్సరముల వరకు జైలు శిక్ష విధించబడును.

## విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలి




**కర్నూలు విద్య, జూలై 7, ప్రభాతవార్తః** నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యలను సత్వరమే పరిష్కరించి విద్యారంగాన్ని బలోపేతంచేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోకారి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, విడుదల చేసిన జీఓ వల్ల ప్రభుత్వ విద్యారంగం ముఖ్యంగా ప్రాథమిక విద్య నిర్వీర్యం అయ్యేపరిస్థితికి చేరుకుందన్నారు. ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలని ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంతో పాటు తెలుగును సమాంతర మాధ్యమంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని కోరారు. పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలని కోరారు. జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలపై ఒక నిర్ణయం ప్రకటించాలన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలన్నారు. 1998, 2008 డిఎస్సీ ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసమావేశంలో సీనియర్ నాయకులు సుధీర్, దేవదాస్, శివ నాగిరెడ్డి, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు వెనుకబాటుకి స్వార్థ రాజకీయ నాయకులే కారణం..!

– సిపిఎం జిల్లా నాయకులు లింగన్న




**ఆలూరు,జూలై 7,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం వెనుకబాటుకి స్వార్థ రాజకీయ నాయకులే కారణమని ఆలూరు ప్రాంత అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని సిపిఎం జిల్లా నాయకులు లింగన్న. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని జ్యోతిబసు భవన్‌లో సిపిఎం నాయకులు లింగంపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆలూరు, హొళగుంద, హాలహర్వి, చిప్పగిరి మండలాల పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఉదయం లింగన్న పార్టీ కార్యక్రమాలు,మధ్యాహ్నం వెంకటేశ్వర్లు పార్టీ నిర్మాణంపై విధివిధానాల అంశాలపై మాట్లాడడం జరిగింది. ఆలూరు ప్రాంత రైతులు ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడి జీవిస్తున్నారని వర్షాలు లేక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు,యువత,రైతులు,వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు గ్రామాలు ఖాళీ చేసి జీవనోపాధి కోసం వెళుతున్నారన్నారు. కాగా ప్రభుత్వాలు,పాలకులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78సం॥లు పూర్తి అవుతున్నా 16రోజులకోసారి తాగునీరు అందిస్తునా న్నరంటే నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు ఎంత అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజలకు తాగు,సాగునీరు అందాలంటే వేదావతి నదిలో లక్షల క్యూసెక్కుల నీరు వృదాగా పోతున్న నీటిని 8టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించి 230పైగా గ్రామాలకు తాగునీరు,80వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని కమ్యూనిస్టులు కొన్నేళ్లుగా పోరాటాలతో ఆందోళనలు,పాదయాత్రలు,ధర్నాలు చేస్తే కేసులు బనాయించి 8ఏళ్ల ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ప్రజలను ఓట్ల కోసం తప్ప ప్రజల కష్టాల గురించి ఆలోచించిన పాపాన పోలేదని మండిపడ్డారు. రైతులు,యువత,విద్యార్థులు ఉద్యోగ,కార్మిక రంగాల పోరాటాలతోనే తమ సమస్యలను పరిష్కరించుకోగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి,మండల కార్యదర్శి షాకీర్,నాయకులు కృష్ణ,ఈరన్న, శేఖన్‌బీ,గోవర్ధన్, మైనా, నాగరాజు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ నాయకత్వంలో.. ఎస్‌సి వర్గీకరణ సాధిస్తాం..!

– మహజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల గాదిలింగ

**ఆలూరు,జూలై 7,ప్రభాతవార్త**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో..ఎస్‌సి వర్గీకరణ సాధిస్తామని.. మహజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల గాదిలింగ అన్నారు. ఆదివారం పట్టణంలోని చెరువు కట్ట వద్ద ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మహజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల గాదిలింగ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబూజగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షుడు శేఖర్,నాయకులు సుధాకర్,బాలరాజు,అంగస్కల్ ఆనంద్,చిప్పగిరి మండల అధ్యక్షుడు నెట్టికంట,చిన్నరాముడు,విజయ్,హాలహర్వి అధ్యక్షులు మల్లయ్య,గంగాధర,మహేష్,మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకులకు కస్టమర్లే దేవుళ్లు....

– ప్రియదర్శిని బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి




**ఆదోనిలీగల్, జూలై07, ప్రభాతవార్త;** బ్యాంకులకు కస్టమర్లుగా చేరిన వారే దేవుళ్లుగా భావించాలని ప్రియదర్శిని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ బి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జనరలల్‌ఆస్పత్రి సమీపాన ఉన్న ప్రియదర్శిని బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్‌లో 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ యేడాది బ్యాంకుకు సంబంధించి ఆదాయ వ్యయాలు, ఆస్తులను వివరించారు. ఈ యేడాది ఫిబ్రవరి నెల చివరి నాటికి బ్యాంకు మూలధనం రూ.1.77 కోట్లు, డిపాజిట్లు రూ.53.59 కోట్లు, లోన్లు రూ.30.20 కోట్లు, నికర ఆస్థులు 3.60 శతం, లాభాలు రూ.96.40 లక్షలు ఉన్నట్లు వివరించారు. డివిడెండ్లు 9 శాతంగా ఉన్నాయన్నారు. లాభాలబాటలో బ్యాంకు కొనసాగుతున్నట్లు చెప్పారు. రిజర్వ్‌బ్యాంక్ నిబంధనల మేరకు బ్యాంకు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ రమేష్, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌రావు, డైరెక్టర్లు ధర్మన్‌లాల్, దీపక్, దశరథ్ రామిరెడ్డి, బ్యాంకు కస్టమర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**హొళగుంద,జూలై 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మద్దిలేటి,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్పలు మాట్లాడుతూ 30ఏళ్ల ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. వికలాంగులు,వితంతు,వృద్దులకు రూ.4వేలు,రూ.6వేలు పించన్ వస్తుందంటే అది మందకృష్ణ మాదిగ పోరాటం వలనేనని కొనియాడారు. ఎస్‌సి వర్గీకరణ కోసం 30ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ,పెద్ద కెంచప్ప,ఓబయ్య,నరసప్ప,అంజినప్ప, ఎల్లప్ప,రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగరీత్యా ఎల్‌కె.చిన్నప్ప సేవలు ప్రశంసనీయం

– ఏపీ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబాబు



**ఆదోనిలీగల్, జూలై07, ప్రభాతవార్త;** ఉద్యోగరీత్యా ఆయన సేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబాబు, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. గత నెల ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పదవీ విరమణ పొందిన సెయింట్ ఆంతోనీస్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి ఎల్‌కె.చిన్నప్ప పదవీ విరమణ పొందారు. ఈ మేరకు పట్టణశివారులోని అమ్మకాన్సెప్ట్ స్కూల్ ప్రాంగణంలో కార్యక్రమం భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ ఎల్.కె.చిన్నప్ప ఉద్యోగరీత్యా విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు హెచ్‌ఎంగా తనదైన శైలిలో సేవలందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం సాధించిన వారి సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉండేవారన్నారు. ఎన్‌సీపీ విద్యార్థులకు కూడా వృత్తిరీత్యా ఒక ఆఫీసర్గఆ ఎనలేని సేవలు అందించడం జరిగిందన్నారు. ఆయన విరమణ కార్యక్రమం మరువలేనిదన్నారు. విద్యార్థుల సమస్యలతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల సమసయలు కూడా భుజాన వేసుకుని పరిష్కారబాటలో పయనించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీచర్స్ గిల్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి, సెయింట్ ఆంతోనీస్ అనాథాశ్రమ డైరెక్టర్ ఫాదర్ జాన్‌డేవిడ్, ఆదోని మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు కోలా విజయరాజు, కర్నూలుకు చెందిన కతోలిక గురువులు జార్జ్, ఓజోజీరెడ్డి, డెస్క్ డైరెక్టర్ ఫాదర్ ఆంధ్రోస్‌లతో పాటు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయానికి వంటపాత్రల వితరణ

**చాగలమర్రి, జూలై 7, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం వీధిలో వెలసిన శ్రీ రామలింగేశ్వర ఆలయానికి(పాతశివాలయం) టీడీపీ నాయకుడు వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి వంటపాత్రలను ఆదివారం అందజేశారు. సుమారు రూ.1.05లక్షల విలువచేసే వంటపాత్రలను ఆలయానికి వితరణగా ఇచ్చారు. ఆలయ అర్చకులు నాగభూషణం ప్రత్యేక పూజలు నిర్వహించి వంటపాత్రల దాతకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుతి ్త నరసింహులు, సత్యనారాయణ, వెల్లంపల్లె సుబ్బారావు, రమేష్, ఫైనాన్స్ మధు, రఘునాథరెడి ్డ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై07,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీసుబ్బలక్ష్మి మరియు వారి బృందం గుంటూరు వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వినాయకకౌత్వం, శివశివశంఖరా,భో... శంభో,ఓం శివహోమం నమశ్శివాయతే,అయినగిరినందిని తదితర గీతాలకు హేమశ్రీ,తేజ వెంకటలక్ష్మి,హిమశ్రీ, జాగృతి,అనుదీప్తి,ప్రియదర్శిని,శ్రీసౌబాగ్యవల్లి తదితరులు నృత్య ప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## 9న వేలంపాటలు

**హొళగుంద,జూలై 7,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన హొళగుందలో ఈ నెల 9వ తేదీన మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చలవాది రంగమ్మ,ఎంపిడిఓ,పంచాయతీ కార్యదరి ్శ రాజశేఖర్‌గౌడ్‌లు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బస్టాండ్,వారపు సంత మార్కెట్,సుజల స్రవంతి మరియు కమేళాకు వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. వారపు సంతమార్కెట్,బస్టాండ్,సుజల స్రవంతి వేలంపాటలో పాల్గొనే పాటదారులు రూ.1లక్ష డిపాజిట్ చేయాలన్నారు. కమేళాకు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. డిపాజిట్ చెల్లించిన తర్వాత రశీదులు తీసుకోవాలని సూచించారు. ఈ వేలంపాటలో పాటపాడిన వారు డబ్బు కట్టని యడల తిరిగి వేలంపాటలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ వేలంపాటలు సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు.

## జనసేనాన్ని బలపరిచేందుకు కృషి చేద్దాం..

– నియోజకవర్గం ఇంచార్జీగా కోరుకున్న జనసైన్యం..
– జనసేన పార్టీ రాష్ట్ర సేవాదళ్ కో-ఆర్డినేటర్ చల్లా వరుణ్

**కోసిగి, జూలై 7, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని రాష్ట్ర జనసేన పార్టీ సేవాదళ్ కో-ఆర్డినేటర్‌చల్లా వరుణ్ అన్నారు.. ఆదివారం వరుణ్ కోసిగిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండల నాయకులైన అనుమేష్, గణేష్, రాజులతో కలసి సమావేశం నిర వ్హించారు.. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో తమ జనసేనానిఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడుని, ఇందుకోసం ప్రతి జనసేనాని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.. అనంతరంజనసేన పార్టీ మండల నాయకులు యేసేబు, రామాంజినేయులు, ఆకాష్, అనుమేష్‌లు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోజనసేన పార్టీకి ఇంచార్జీ లేకపోవడంతో తాము పలు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు..కావున మంత్రాలంయం నియోజకవర్గంజనసేన పార్టీ ఇంచార్జీగా చల్లా వరుణ్ ఉంటే పార్టీ బలోపేతం అవుతుందని కోరారు.. అంతేకాక గతంలో 2014 నుండి 2019వరకు చల్లా తరుణ్ మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున పర్యటించి ఇక్కడి పరిస్థితులు, సమస్యలను తెలుసుకున్నారని, ఈ నియోజకవర్గంపై తరుణ్‌కు పట్టు ఉందని అందుకే జనసేన ఇంచార్జీ బాధ్యతలను స్వీకరించాలని వారు కోరారు.ఈ విషయంలో అందుకు సహకరించి ఇంచార్జీ నియమకానికి సహకారం అందించాలన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చల్లాతరుణ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతల విషయాన్ని రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు.. వారి ఆదేశాలననుసరించినిర్ణయాన్ని తెలుపుతానన్నారు.. అనంతరం రాష్ట్ర జనసేన పార్టీ నాయకులైన చల్లా తరుణ్‌ను మండల నాయకులు సన్మానించారు.. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, జూలై 7, ప్రభాతవార్తః**

కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ భార్గవ్ తేజ ఆదివారం తెలిపారు. ఏమైనా సమస్యలుంటే ప్రజలు ఆర్జీల ద్వారా తమ సమస్యలను వెల్లడించాలన్నారు. తద్వారా సత్వరమే పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బనగానపల్లె, జూలై 7, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం మరియు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత ్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ బనగానపల్లె మండల అధ్యక్షులు ఆవుల మహేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ ్యక్షులు శివనారాయణ మాదిగ హాజరై జెండా ఆవిష్కరణ చేసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివనారాయణ మాదిగ, మహేష్ మాదిగలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మాదిగల హక్కులు సాధించిందని వారన్నారు. చర్మ, డప్పు కళాకారులకు అందుతున్న పెన్షన్ ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమేనని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలోని వితంతువులు, వృద్దులకు అందిస్తున్న పెన్షన్ రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచడం, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ అందిస్తుండడం హర్షించదగ్గ విషయమని వారన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణకు కొరకు ఎమ్మార్పీఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని వారు గుర్తు చేశారు. అలాగే ఎస్సీలలో ఉన్నటువంటి 59 కులాలకు విద్య, ఉపాధి, ఉద్యోగంతోపాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు శ్రీనివాస మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు నిచ్చెనమెట్ల మద్దిలేటి మాదిగ, గుండన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కటికవానికుంట శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు మిద్దె మనోహర్ మాదిగ, హరికుమార్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మసీద్‌లలో చోరి



**కొత్తపల్లి, జూలై7,ప్రభాతవార్త :** మండలంలోని కొక్కెరంచ, ఎదురుపాడు గ్రామాలలోని మసీద్ లలో శనివారం తెల్లవారుజామున ఎవరో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు.ఎదురుపాడు గ్రామములోని మసీద్‌లో ఒక గ్యాస్ సీలిండర్,రూ.15 వేలు విలువ చేసే నీళ్ల మోటర్ ను చోరిచేశారు. అదేరోజు కొక్కెరంచ గ్రామంలోని మసీద్‌లో కానుకలు పెట్టెలోని సొమ్ము సుమారు రూ.6వేలు చోరి చేశారని ఆ గ్రామస్థులు చెబుతున్నారు.ఈ మధ్యకాలంలో ఆ గ్రామాల పరిధిలో పొలాల్లో విధ్యుత్తు మోటర్లు,విద్యుత్తు తీగలు కూడ చోరికి గురైనట్లు ఆ గ్రామాల ప్రజలు చెబుతున్నారు.



# ప్రతి ప్రఖండ డివిజన్‌లో హిందూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి




**కర్నూలు విద్య, జూలై 7, ప్రభాతవార్తః** విశ్వహిందూ పరిషత్ కేంద్రియసమితి అదేశాల మేరకు దేశవ్యాప్తంగా రాబోయే విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ (శ్రీకృష్ణ జన్మాష్టమి) వేడుకలను లక్ష జనభా కలిగిన ప్రఖండ కేంద్రాల్లో రాబోయే ఆగష్టు 16 నుండి ఆగష్టు 31న ఘనంగా నిర్వహించాలని కర్నూలు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గోరంట్ల రమణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని రెవిన్యూ కాలనీ భరతమాత మందిర ప్రాంగణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన కర్నూలు జిల్లా సమావేశంలో గోరంట్ల రమణ మాట్లాడుతూ ఈసమ్మేళనాలకు ప్రఖండలోని అయోధ్య సమర ్రణ అభియాన్‌లో పనిచేసిన కార్యకర్తలను హితచింతక్ ధర్మరక్షానిధి ఇచ్చిన దాతలను అయోధ్య అంక్షిత పంపిణిలో సహకరించిన హిందూ బంధువులను వారి కుటుంబంతో సహా పాల్గొనేలా చూడాలని ప్రఖండలో రాజకీయాలతో సంబంధం లేని ప్రముఖులను కూడ ఈ సమావేశానికి ఆహ్వానించాలని సూచించారు. కర్నూలు నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ నగరంలోని 6 ప్రఖండలలో ఈహిందూ ఆత్మీయ సమ్మేళనాలను ఘనంగా నిర్వహించాలని అందుకోసం ప్రతి ప్రఖండలోని ఉపఖండ (వీధికమిటీ)లలో కనీసం నలుగురు కార్యకర్తలతో విశ్వహిందూ పరిషత్ సమితిని ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు నగరంలోని 6 ప్రఖండ కేంద్రాలలోనే కాక గ్రామీణ స్థాయిలో ఉన్న 6 ప్రఖండలలో కూడ ఘనంగా నిర్వహించబోతున్నామని ప్రతిసమ్మేళనం వందల మందితో నిర్వహిస్తామని ఇందుకోసం కేంద్రీయ,రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవబోతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, విభాగ్ ధర్మప్రసార్ కనీ ్వనర్ కాళంగిరి విజేయుడు, జిల్లా సహకార్యదర్శి గుడూరు గిరిబాబు, ఈపూరి నాగరాజు, శివపురం నాగరాజు, నగర కార్యకర్తలు, ప్రఖండ అధ ్యక్షులు, అయోధ్య చలపతి, మొఘలి రవీంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాంకొండలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**తుగ్గలి, జూలై 7,ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాంకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ ఆద్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ అణగారిన కులాల ఉద్యమ రథసారథి ఊసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అని అన్నారు. అణగారిన కులాలకు వెన్నుదన్నుగా భారతదేశ చరిత్రలో 30సం॥లుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా ఇరుముడిలో పుట్టిందని దానిని ఉసిరిపాటిఇ బ్రహ్మయ్య మాదిగ స్థాపించారని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించిందన్నారు. గత 30ఏళ్లుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానులు పొంది సుదీర్ఘంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహాజన నేత ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన ఈ మహా ఉద్యమం సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో చారిత్రాత్మకమైనదని అన్నారు. మాదిగ ఉపకులాలు అణిచివేతకు గురైనా కులాల్లో పోరాట స్ఫూర్తి నింపిన ఉద్యమం మాదిగ దండోర ఉద్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పులికొండ ఎమ్మార్పీఎస్ నాయకులు పులికొండ మాదిగ,ముత్యాల ఈశ్వర్ మాదిగ,కాల రంగస్వామి మాదిగ,హోసూరు సుధాకర్ మాదిగ,బొచ్చు చిన్న ఆంజనేయ,తుగ్గలి మండల కన్వీనర్ భీమా మాదిగ,బాలు,తిక్కన్న,సురేష్,రవి,ప్రవీణ్, దను తదితరులు పాల్గొన్నారు.

# 10న మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడిఓ జనార్ధన్

**పెద్దకడుబూరు,జూలై 7,ప్రభాతవార్త**

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10వ తేదీన బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జనార్ధన్ ఆదివారం విలేకర్లకు తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో గత మూడు నెలల్లో చేసిన అభివృద్ధి పనులు వచ్చే మూడు నెలల్లో చేపట్టే పనులపై ఆయా శాఖల అధికారులు సభ్యులకు వివరించడం జరుగుతుందని ఆయా గ్రామాల్లో పరిష్కారం కాని ప్రజాసమస్యలు ఉంటే సభ్యులు చర్చించవచ్చునన్నారు. శాఖల వారిగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న సర్పంచ్‌లు,ఎంపిటిసి సభ్యులు,మెంబర్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

# మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, జూలై 7,ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు పంపన్నస్వామి, మహేష్ స్వామిలు స్వామి వారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహా మంగళారతి తదితర పూజలు చేశారు. కొంతమంది భక్తులు ప్రతి మెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. అలాగే మూడవ వరుణ యాగం కార్యక్రమం ముగిసింది. ఆలయ కమిటీ ఆద్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది.

# తంగరడోన అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించండి



**ఆస్పరి,జూలై 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామ అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజును ఆ గ్రామ ఎంపిటిసి నరసన్న, టిడిపి నాయకులు కృష్ణమూర్తి,మునిస్వామి,రంగముని,శ్రీనివాసయాదవ్‌లు కోరారు. ఆదివారం ఎంపిగా ప్రమాణస్వీకారం చేసి కర్నూలుకు వచ్చినందుకు తంగరడోన గ్రామం నుంచి ప్రత్యేక వాహనంలో కర్నూలుకి వెళ్లి ఎంపి నాగరాజును కలిసి శాలువా కప్పి గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ సమస్య అలాగే ఆదోని నుంచి తంగరడోన వెళ్లే 4కి.మీల బిటి రోడ్డును వేయించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం మద్యలోనే నిలిచిపోయిందని ఆ పాఠశాలకు నిధులు మంజూరు చేసి పాఠశాలను పూర్తి చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. తంగరడోన గ్రామ అభివృద్ధికి సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగమయ్య,మల్లికార్జున,నల్లారెడ్డి, కిష్టప ్ప,బాలముని, కృష్ణ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన రాష్ట్ర సేవదల్ కోఆర్డినేటర్‌ను కలిసిన మంత్రాలయం మండల్ నాయకులు



**పెద్దకడుబూరు,జూలై 7,ప్రభాతవార్త**

జనసేన పార్టీ మంత్రాలయం మండల నాయకులు ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర సేవాదళ్ కోఆర్డినేటర్ చల్ల వరుణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు,అలాగే చల్లా వరుణ్‌ని మంత్రాలయం నియోజకవర్గానికి ఇంచార్ ్జగా రావాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రాలయం,పెద్దకడుబూరు,కోసిగి,కౌతాళం మండలాల నాయకులు గణేష్,అనుమేష్,రామాంజనేయులు,యేసేబులు మాట్లాడుతూ మంత్రాలయంలో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. అలాగే నియోజకవర్గంలో ఇంచార్ ్జ లేక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని స్వచ్ఛందంగా బయటకు రాలేకపోతున్నారని,సరైన నాయకత్వం లేక జనసైనికులు ఇబ్బంది పడుతున్నట్లు కోఆర్డినేటర్ వరుణ్‌కి వివరించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో చల్లా వరుణ్ మంత్రాలయంలో పర్యటించారని పార్టీ పెట్టిన దగ్గర నుంచి 2014-19వరకు కూడా మంత్రాలయం నియోజకవర్గం గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తి అని అలాగే నియోజకవర్గంలోని స్థితిగతులు అన్నీ ఆయనకు తెలుసునని గతంలో కూడా ఆయన మంత్రాలయం నియోజకవర్గంపై మక్కువ చూపారని అందువల్ల నియోజకవర్గానికి ఇంచార్ ్జగా రావాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన జిల్లా,రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు అనుసరించి నా నిర్ణయం తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజు,ఆకాష్‌లు పాల్గొన్నారు.

# నీట్ నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పాజేప్పేలా పార్లమెంటులో గళం ఎత్తాలి...

**- పిడిఎస్‌యు**



**కర్నూలు విద్య, జూలై 7, ప్రభాతవార్తః** నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజేప్పేలా పార్లమెంటులో గళం ఎత్తాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదరి ్శ మహేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు రమణలు డిమాండ్ చేశారు. ఆదివారం నగరలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీపీ నాగరాజును కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష రాసే విద్యార్థులు మెడిసిన్ సీటు కొట్టాలని ఎనో ్న ఆశలు పెట్టుకొని నీట్ పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిఏ ఏజెన్సీకు అప్పజెప్పి లక్షల రూపాయల నొక్కి పరీక్ష పేపర్ లీకేజ్ చేసి నీట్ విద్యార్థుల జీవితాలను నాశనం చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. పరీక్ష పేపర్ లీకేజ్ వల్ల భవిష్యత్తులో నీట్ పరీక్ష రాయాలంటే పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విదా ్యర్థులు వెనకడుగు వేసే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష మరొక్కసారి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడ నీట్ పరీక్ష లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేసి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో పార్లమెంటు ముట్టడికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు దశరథ్ నాయుడు, నరేంద్ర, తేజ, తిరుమలేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం కింద ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు

**నంద్యాల విద్య, జూలై 7, ప్రభాతవార్తః** రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం 2009 కింద ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఎటువంటి ఫీజులు చెల్లించనవసరం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల అసోసియేషన్ అధ్యక్షులు నరహరి జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. ఫీజులు చెల్లించాలని ఏ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అయిన ఇబ్బంది పెడితే సంబంధిత ఎంఈఓలకు, డిఈఓలకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఉచిత విద్య అవకాశాన్ని విద్యాహక్కుచట్టం 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈనిబంధనలు పాటించకపోయినచో ఫిర్యాదు చేయాలని పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మన అడ్వకేట్‌తో హైకోర్టు తీసుకెళ్లెందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# చెట్లు ప్రగతికి మెట్లు..

**- పర్యావరణాన్ని కాపాడుకుందాం.**



**నంద్యాల విద్య, జూలై 7, ప్రభాతవార్తః** చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటే మానవ మనుగడ సాధ్యమవుతుందని, ఓజోన్ పొరను కాపాడుకోవాలంటే ప్రతిఒక్కరం చెట్లు నాటాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం ఎస్‌బిఐ కాలనీ వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో చెట్లు నాగే కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డా.కల్పన, డా.సరిత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ, విశ్రాంత విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజనీర్ పీరయ ్యలు పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా డాక్టర్లు కల్పన, వసుధ, లక్ష్మీ సౌజన్యలు మాటా ్లడుతూ పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచడం చాల అవసరమని నాటిన మొక్క చెట్టుగా ఎదిగేంతవరకు సంరక్షించుకుంటామని పేర్కొన్నారు. వైద్యులు సామాజిక కార్యక్రమాలు కూడ చేపట్టడంతో పాటు ఆరోగ్య అవగాహన సదస్సులు గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

# మాతృబాషలో విద్యాబోధన జరిపించాలి

**- తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే ఇవ్వాలి**




**నంద్యాల విద్య, జూలై 7, ప్రభాతవార్తః** గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసిందని నూతన ప్రభుత్వం విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసి ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫేడరేషన్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఏపీటిఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రామచంద్రారెడ్డి, కెవి శివయ్య, రాష్ట్ర అడిట్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డిల అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు జీఓనం.117ను రద్దు చేయాలని పేర్కొన్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యారులకు మాత్రమే వర్తింప చేయాలనా ్నరు. మున్సిపల్ పాఠశాలల బదిలీలు,పదోన్నతులు నిర్వహించాలని, పాఠశాలకు సంబంధించిన గ్రాంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన యాప్‌ల భారాన్ని తగ్గించాలని కెజిబివి పాఠశాలలో ్ల పనిచేసేవారికి మినిమం టైంస్కేల్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తిమ్మారెడ్డి,రాజ్‌కుమార్, దస్తగిరి బాబు, రమేష్‌బాబు, రాములమ్మ, శైలజా, నౌమాన్ బాష, సుబ్బారెడ్డి, ఉశేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్ నందు కళాకారులకు సరికొత్త అవకాశం



**కర్నూలు విద్య, జూలై 7, ప్రభాతవార్తః** కర్నూలు రౌడి పిల్ల యూట్యూబ్ ఛానల్ నందు కళాకారులకు సరికొత్త అవకాశం ఇవ్వడం జరిగింది. తమ టాలెంట్‌ను ఎక్కడెక్కడో చూపించాలనుకున్న వారికి ఇకపై నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. మన కర్నూలులో కర్నూలు రౌడి పిల్ల యూట్యూబ్ ఛానల్ తరుపున హోని వర్షారెడ్డి, రాజు కళాక్షేత్రం అనే గ్రూపును ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల ఈరోజు అబ్దుల్ ఖాన్ ఏస్టేట్ స్కంద కాంప్లెక్స్ నందు ఉదయం 10.30 సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి వచ్చిన కళాకారులు తమప్రతిభను చూపించి సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ అవిర్భావ దినోత్సవం



**కొలిమిగుండ్ల, జూలై 7, ప్రభాతవార్తః** ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత ్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోల్ల నాగాంజనేయ మాదిగ, ఎంఎస్‌పి మండల అద్యక్షులు గోపాల్ దస్తగిరి మాదిగల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొలిమిగుండ్ల మండల ఆర్టీసి బస్టాండ్ అవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు యువత బనగానపల్లె నియోజకవర్గ అధికార ప్రతినిధి మంద విజయ్‌కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్‌మీడియా కొండ రామచంద్ర మాదిగ, దాసరి సంఘం రాష్ట్ర నాయకులు దాసరి ఆంజనేయులు పాల్గొని మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని, ఎమారీ ్పఎస్ 30వ అవిర్భావ దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇటిక్యాల కచ్చా దస్తగిరి మాదిగ, అంకిరెడ్డిపల్లె వెంకటరాముడు మాదిగ, తుమ్మలపెంట నారాయణ మాదిగ, కనకాద్రిపల్లె చిన్నపుల్లయ్య మాదిగ, బెలుం రమేష్ మాదిగ, పెట్నికోట నుండి అంబాపురం వెంకటరాముడు మాదిగ, తోళ్ళ వెంకటరామయ్య మాదిగ, ఎంఎస్‌పి మండల ఉపాధ్యక్షులు లింగాల రాంమోహన్ మాదిగ, మాలిక్ బాషా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కష్టంగా మారిన వ్యవసాయ సాగు

**పెద్దకడుబూరు,జూలై 7,ప్రభాతవార్త**



రోజురోజుకు వ్యవసాయం చేసేందుకు రైతులకు కష్టంగా మారింది. ఒకపక్క ఎరువులు,మందుల రేట్లు విపరీతంగా పెరుగగా మరోపక్క పొలంలో పనిచేసేందుకు కూలీల రేట్లు సైతం పెరగడంతో గత్యంతరం లేక రైతులే తమ పొలాల్లో పిల్లలతో పని చేయించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా కాడెద్దులతో పనిచేసుకునేందుకు రైతులు మొగ్గు చూపడం లేదు. ఎందుకంటే ఒకరోజు కాడెద్దులు పనిచేసేందుకు వస్తే రూ.1000ల నుండి రూ.1500లు ఖర్చు అవుతుందని అంత డబ్బు పెట్టలేక వారి ఇంట్లో కుటుంబ సభ్యులే కాడెద్దులుగా మారి ఒకపక్క మొక్కలు తీసేందుకు విత్తనాలు,ఎరువులు విత్తేందుకు కాడెద్దులుగా మారుతున్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఆదివారం గుమ్మల లోకన్న పొలంలో అతని కొడుకు,మనవడు కాడెద్దులుగా మారి పైరుకు ఎరువులు వేశారు. దీంతో ఆ పొలం వెంబడి పోయే పలువురు ప్రజలు ఆసక్తిగా చూశారు.

# మన హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలి



**ఆస్పరి,జూలై 7,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉండే దళితులు మన హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంజప్ప మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎమ్మార్పీఎస్ అవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మాజీ మండల కన్వీనర్ సంజన్న మాదిగ ఆద్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు సంజప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గతంలో కులం పేరు చెప్పుకునేందుకే సిగ్గుపడే మాదిగ జాతి నేడు పేరు పక్కన కులం పేరు పెట్టుకున్నామని సగర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పార్టీని స్థాపించి 30సం॥లు పూర్తి చేసుకుందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్దామన్నారు. అలాగే మండల పరిధిలోని నగరూరు,కైరుప్పుల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మార్కెట్ యార్డు డైరెక్టర్ బిటెక్ వీరబద్రి జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ రామాంజనేయులు,ఎంఎస్‌పి జిల్లా నాయకులు మనోజ్,ఉసేన్,సింగారయ్య, జైపాల్, మహానంది, రాజు,మల్లేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

**ఆదోని,జూలై 7,ప్రభాతవార్త :**




ఈ నెల 10వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న,మండల కార్యదర్శి వీరారెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిఐటియు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు మండల అధ్యక్షుడు జయ రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం 2020లో రద్దు పరిచి 24లేబర్ చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మికులకు నష్టం చేసే విధంగా అమలు చేసిందని దానిని వెంటనే కేంద్రప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అలాకాకుండ కోట్లాదిమంది కార్మికులను శ్రమదోపిడి చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయన్నారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ మినిమం పెన్షన్ కార్మికులకు ఇవ్వాలన్నారు. ఆశా,అంగన్‌వాడి కార్యకర్తలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని వారన్నారు. నేడు పత్రికారంగంలో కనీస వేతనం అమలు కావడం లేదని కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని అందుకే జూలై 10న జరిగే కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను దేశ ప్రధాని విస్మరించడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో ఆటో కార్మికులు బంగారయ్య,వీరేష్,భవన నిర్మాణ కార్మికులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి పైకప్పు నిర్మాణంకు రూ.50వేలు ఆర్థిక సహాయం

**దేవనకొండ,జూలై 7,ప్రభాతవార్త**



మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలోని చర్చి పైకప్పు నిర్మాణంకు రూ.50వేలు ఆర్థిక సహాయంను పల్లెదొడ్డి గ్రామ సర్పంచ్ రంగస్వామి తండ్రి ఉద్దే చంద్రన్న గ్రామపెద్దల సమక్షంలో అందచేశారు. చర్చి సంఘ కాపర్లు మాట్లాడుతూ ఉద్దే చంద్రన్న రూ.50వేలు ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తనవంతుగా ఎల్లప్పుడు సహాయ,సహకారాలు అందిస్తానని చంద్రన్న తెలిపారు.

# నేడు వైఎస్సార్ జయంతి వేడుకకు భారీగా తరలిరండి

**- వైసిపి యువ నాయకుడు తుగ్గలి మోహన్‌రెడ్డి**

**తుగ్గలి,జూలై 7,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలిలో జనహృదయనేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను స్థానిక వైసిపి పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వైసిపి యువ నాయకుడు తుగ్గలి మోహన్‌రెడ్డి తెలిపారు. కావున వైఎస్సార్ జయంతి వేడుకలకు వైసిపి నాయకులు,కార్యకర్తలు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వర్షం కోసం యాగంటి క్షేత్రానికి జల కళశాలతో పాదయాత్ర

- భక్తిశ్రద్ధలతో ముక్కంటికి జలాభిషేకం
- పాదయాత్ర భక్తులకు పూర్ణకుంభంతో స్వాగతం
- శ్రీ ఉమామహేశ్వర రైతు సత్రాల అన్నదాన వితరణ



**బనగానపల్లె, జూలై 7, ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడిపంటలతో అన్ని ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ బనగానపల్లె పట్టణంలోని శ్రీ హట్టిమునిస్వామి దేవస్థానం నిర్వాహకుడు, వీహెచ్‌పీ సంఘటనా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు తల పై జలకళశాలను ఉంచుకుని పాదయాత్రగా బయలుదేరి యాగంటి క్షేత్రంలో ముక్కంటికి అత్యంత భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. శ్రీ హట్టిమునిస్వామి దేవస్థాన కమిటీ, హిశ్వహిందు పరిషత్ ధార్మిక మండలి మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండలంలోని పాతపాడు, యాగంటిపల్లె, మీరాపురం, ఎర్రగుడి, యనకండ్ల, వెంకటాపురం, సంజామల, అవుకు, వేములపాడు, జునుంతల, మిట్టపల్లె, వితలాపురం గ్రామాలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం స్థానిక హట్టిమునిస్వామి దేవస్థానం నుంచి కళశాల సం ప్రోక్షణ అనంతరం మహిళలు తల పై జలకళశాలతో శివనామ స్మరణ గావిస్తూ సుమారు 12 కిలోమీటర్లు పాదయాత్ర చేసి యాగంటిక్షేత్రం చేరుకున్నారు. దేవస్థానంలో పాదయాత్ర బృందానికి ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సాంప్రదాయం ప్రకారం మేళతాళాలు, వేద మంత్రోచ్చరణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మహిళలు ఆలయంలో జలకళశాలతో స్వామివారికి అభిషేకాలు చేసి సంమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని కోరుకున్నారు. అనంతరం పాదయాత్ర బృందానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం, రైతు సంఘం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నదాన సత్రం వారు వారికి అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో గీత సంఘం సభ్యులు పుల్లన్న, నాగేశ్వరరెడ్డి, సత్యనారాయణ, నాగమల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విజయభారతి, గంగాభవాని మరియు మీరాపురం ఆర్.సి.నాగిరెడ్డి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మీరు పడ్డ శ్రమ వృదా కాదు.. అన్ని గ్రామాల అబివృద్ధికి కృషి



**కోవెలకుంట్ల, జూలై 7, ప్రభాతవార్త** మన ప్రభుత్వం ఏర్పాటుకు మీరు పడ్డ శ్రమ వృదా కాదని అన్ని గ్రామాలకు సముచిత స్థానము కల్పిస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. అదివారము సాయంత్రము కోవెలకుంట్ల అర్‌అండ్‌బి అథితి గృహములో సంజామల మండలంలోని అన్నిప గ్రామాల కార్యకర్తలతో సమావేషము నిర్వహించారు. మంత్రి గా బాద్యతలు చేపట్టిన పిదప మొదటి సారిగా అయా గ్రామాల నాయకులతో అయన సమీక్ష నిర్వహించారు.ఇందులో మండల కేం ంరదమైన సంజాలమ నాయకుడు పెండేకంటి కిరణ్‌కుమారు,నొసంసం గ్రామానిగకి చెందిన గాధంశెట్టి సోదరులు ముదిగోడు, ముక్కమల్ల అల్వకొండ పేరుసోమల గ్రామానికి చెందిన శంఖరరెడ్డి సురేఫ్‌రెడ్డి, తదితరులు పాల్గొని అయా గ్రామాల్లో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని రావడము జరిగింది. దీనితో మం త్రి బిసి మాట్లాడుతూ అన్ని సమస్యలను పరిస్కారము చూపుతాని అయితే కాస్త ఓపిక పట్టాలని ప్రభుత్వం ఏర్పాటు అయిన కేవలము నెల రోజులు కూడా కాలేదని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలు తనకు తెలుసునని చెప్పారు. మన ప్రభుత్వం రావడానికి శ్రమించిన మీరందరికి తాను ఎంతో రుణ పడి ఉంటానని చెప్పారు ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేశారని అందుకు మీకు తాను ప్రత్యేకంగా కృతజ్ఞ్ఞతలు చెబుతున్నాని చెప్పారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**దేవనకొండ, జూలై 7, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దేవనకొండలోని విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను కర్నూలు విజిలెన్స్ డిఈ చంద్రశేఖర్, క్రోసూరు ఏడిఏ హనుమంతరావులు ఆదివారం మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబుతో కలిసి తనిఖీ చేశారు. దేవనకొండలోని సత్యసాయి ఏజెన్సీస్, సాయిగణేష్ ట్రేడర్స్, కిసాన్ మాల్ సెంటర్, మన గ్రోమోర్ సెంటర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో సాయి గణేష్ ట్రేడర్స్‌లో పిసిలు అందుబాటులో లేనందున పెస్టిసైడ్ క్వాంటిటీ 315.5కేజీలు రూ.5,68,060లు స్టాప్ సేల్ ఇవ్వడం జరిగిందని, కిసాన్ మాల్‌లో మిషన్ బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ వ్యత్యాసం 8.2 ఉన్నందున రూ.2,62,165లు స్టాప్ సేల్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జయరాం పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై07, ప్రభాతవార్త** లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఆంగ్ల మాద్యమంతో పాటు తెలుగు, ఉర్దూ, కన్నడ మాద్యమాలు సమాంతరం కొనసాగించాలి

- నంద్యాల జిల్లా మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు విన్నవించిన ఎంపిపి తనయుడు ఈసా, ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అతావుల్లా ఖాన్



**హోళగుంద, జూలై 7, ప్రభాతవార్త** హోళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాద్యమంతో పాటు తెలుగు, ఉర్దూ, కన్నడ మాద్యమాలు సమాంతరం కొనసాగించాలని ఎంపిపి తనయుడు ఈసా, ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అతావుల్లా ఖాన్, వార్డుమెంబర్లు సుభాన్, హమీద్, మైనార్టీ నాయకులు హనీస్, విద్యాకమిటీ మాజీ చైర్మన్ ఇర్ఫాన్‌లు ఆదివారం నంద్యాల జిల్లా మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇం.మీతో పాటు తెలుగు, కన్నడ, ఉర్దూ మాద్యమాలు కొనసాగించాలని లేకపోతే విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థుల అనుమతి లేకుండ తల్లిదండ్రులకు సమాచారం లేకుండ పాఠశాలలో విద్యార్థుల యొక్క తరగతి మీడియంలు మార్చడమే కాకుండ ఇప్పుడు తెలుగు, కన్నడ, ఉర్దూ మీడియంలకు ప్రవేశాలు లేవని అంటున్నారన్నారు. 1-5వ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఎలా చదవగలరని ప్రశ్నించారు. దాదాపు 600మందికిపైగా కన్నడు, ఉర్దూ మీడియంలు చదువుతున్నారని సరైన ఉపాధ్యాయులు లేక విద్యాభోదన లేక బలవంతంగా సిబిఎస్ఈ సిలబస్ రాశారని చదువు రాక విద్యార్థులు పాఠశాలలు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ త్వరలో విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను కలిసి సమస్యను పరిష్కరించి బైఫర్‌గేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమలు కాని ఎమ్మెల్యే హామీ..

- చదువుకు దూరం అవుతున్న బడుగు, బలహీన విద్యార్థినీలు



**ఆదోని, జూలై 7, ప్రభాతవార్త** డివిజన్ కేంద్రమైన ఆదోనిలో విద్యార్థినీలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది. హాస్టల్ వసతి లేకపోవడం వల్ల గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక మధ్యలోనే చదువును మానేసి బాల కార్మికులుగా మిగిలిపోతున్నారు. అలాంటి పరిస్థితి రానివ్వకుండ ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పిస్తామని ఎమ్మెల్యే పార్థసారథి గత నెల 22న నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాటలు నమ్మి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో ఉన్నత విద్య అభ్యాసం కోసం చేర్పించారు. తరగతులు ప్రారంభమై 20రోజులు గడిచినా హాస్టల్ వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చేసేదేమీ లేక చదువులు మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉందని బిసి విద్యార్థినీల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల రోజువారిగా ఆటో చార్జీలు చెల్లించుకోలేక స్కూళ్లకు డుమ్మా కొడుతున్న పరిస్థితి ఉంది.

**నెరవేరని ఎమ్మెల్యే హామీ :** డివిజన్ కేంద్రమైన ఆదోనిలో అద్దెభవనంలోనైనా బిసి హాస్టల్ కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పార్థసారథి గత నెల 22న పత్రికాముఖంగా హామీ ఇచ్చారు. అర్హులైన విద్యార్థినీల నుండి హాస్టల్ వసతి కోసం దరఖాస్తులు స్వీకరించాలని సోషల్ వెల్ఫేర్ అధికారులకు ఆదేశించారు. ఈ సూచన మేరకు ఆదోని పట్టణంలోనే ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న ఎస్‌సి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ అధికారులకు, తల్లిదండ్రులు దరఖాస్తులు సమర్పించారు. ఇప్పటివరకు సుమారుగా 160మంది విద్యార్థినీలు దరఖాస్తులు చేసుకున్నారు. తరగతులు గత నెల 13న ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు హాస్టల్ సదుపాయం లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి రోజు చదువుకోవడానికి ఆదోనికి వచ్చేందుకు వ్యయ ప్రయాసాలు పడాల్సి వస్తుందని విద్యార్థులు చెబుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికి ప్రత్యామ్నాయంగా హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరు రోజు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ చుట్టూ తిరుగుతున్నా అక్కడ ఉద్యోగుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో నిరుత్సాహానికి లోనవుతున్నారు. ఇచ్చిన హామీ మేరకు 6-10తరగతి చదివే బిసి విద్యార్థినీలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆ దిశగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యార్థులందరికి వసతి కల్పించాలి :** ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుడివిజన్ కేంద్రమైన ఆదోనిలో చదువకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ప్రభుత్వ పాఠశాలలో 6నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు తప్పనిసరిగా హాస్టల్ వసతి కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉంది. బిసి హాస్టల్ నిర్వహణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఎంతో హర్షించారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చి రోజులు గడిచినా ఎలాంటి చర్యలు కనపడలేదు. దరఖాస్తు చేసుకున్న వారందరు హాస్టల్ సీటు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. దరఖాస్తు చేసుకున్న బిసి బాలికల విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించాలి లేనియడల ఆందోళనలు చేపడతాం.

## నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి రాక

**కొలిమిగుండ్ల, జూలై 7, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంగుహాల వద్ద నేడు రోడ్లు భవనాల శాఖ మ ంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మంత్రి బాధ్యతలు తీసుకున్న తరువాత మొట్టమొదటి సారి కొలిమిగుండ్లకు వస్తున్న సందర ్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా టిడిపి కటౌట్‌లు, బ్యానర్లతో మంత్రికి స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. మంత్రి బెలుం గుహాల వద్ద గ్రామాల వారిగా గ్రామ అభివృద్ధి గురించి చర్చించడానికి సమావేశమ వుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న అభివృద్ధి సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుపోయి గ్రామాని ్న అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ నాయకులు ప్రణాళికతో మంత్రివద్దకు వెళ్తున్నారని తెలిపారు. మండలంలోని ప్రతిగ్రామం నుండి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రచారకార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), జూలై 7, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు డిపోనుండి కోసిగి మండలం పల్లెపాడు, చింతకుంట గ్రామాలకు బసు ్స సౌకర్యం కల్పించాలనిటిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అధికారులను కోరారు. ఆదివారం ఆయన ఎమ్మిగనూరు డిపో మేనేజర్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల ప్రజలు. విధ్యార్థులు, రైతులు తమ గ్రామాలకు బసు ్స సౌకర్యం లేకపోవండతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తెలియజేశారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి నేటినుండి గ్రామాలకు బసు ్స సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీరివెంట పల్లెపాడు వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వాణిజ్యనగర్‌లో పడకేసిన పారిశుద్ద్యం..!

- డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు
- రోగాల బారిన పడుతున్న చిన్నారులు, వృద్ధులు







**కర్నూలు కార్పొరేషన్, జూలై 7, ప్రభాతవార్త** కర్నూలు నగరంలోని బాబాబృందావన్ నగర్, వాణిజ్య నగర్‌లలో పారిశుద్ద్యం పడకేసింది. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం, పూడిక పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుండడంతో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది చిన్నారులు ఎక్కువగా రోగాల బారిన పడుతున్నారని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది కాలనీలోని డ్రైనేజీ కాలువలను ఫోటోలు తీసుకెళ్లి డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయిస్తామని చెబుతున్నారు తప్ప ఇంతవరకు డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. తాగునీటి పైప్‌లైన్లు డ్రైనేజీ కాలువల్లో ఉండడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని కావున అధికారులు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ కాలువలు శుభ్రపరచాలని కాలనీవాసులు కోరుతున్నారు. అలాగే కాలనీలో అక్కడక్కడ వీధిదీపాలు కూడా లేవని వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

## అరాచక పాలన ఎంతో కాలం సాగదు

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి
- వైద్యసేవలకై ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున నలుగురికి రూ.2లక్షల ఆర్థికసహాయం అందజేత



**వెల్దుర్తి, జులై7, ప్రభాతవార్త :** అరాచక పాలన ఎంతో కాలం సాగదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. గత నెల 7వ తేదిన వెల్దుర్తి మండలంలోని అల్లుగుండు గ్రామంలో వైకాపా కార్యకర్తలు పెద్దమాదన్న, మనోహార్, మోహన్‌క్రిష్ణ, మాదన్నలపై తెదేపా కార్యకర్తలు దాడి చేసి గాయాలపాలు చేశారని ఆమె అన్నారు. వీరికి కర్నూలులోని తన స్వగృహంలో ఆదివారం జిల్లా వైకాపా అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మ, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైద్యఖర్చులకై ఒక్కొక్కరికి రూ.50వేల రుపాయల చొప్పున 4గురికి రూ.2లక్షలు ఆర్థికసహాయంగా చెకు ్కలను అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపాకు చెందిన ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామన్నారు. ఎవరు అధైర్యపడకండన్నారు. తెదేపా బెదిరింపులకు భయపడవద్దన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. పాలకులు ప్రజలకు మేలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం, ప్రతిపక్ష పార్టీల నాయకులపై తెదేపా చేస్తున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహాన్ని ఇటీవల తెదేపాకు చెందిన వారు ధ్వంసం చేసి తల, చేయిని కాలువలో పడేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న వరుస దాడులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఖండించక పోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గడ్డం రామక్రిష్ణ, అల్లుగుండు శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై అధికారుల దాడులు

- 83.170 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్
- నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**మాధవరం(మంత్రాలయం), జూలై 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలపై ఆదివారం వ్యవసాయశాఖ కమీషనరేట్ ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు ఏడిఏ గుంటూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని మారుతి ట్రేడర్ ్సలో రికార్డులు సక్రమంగా లేని సుమారు రూ.11,62,728 విలువైన 83.170 మెట్రిక్ టన్నుల ఎరువులను విక్రయించకుండా సీజ్ చేశారు. ముందుగా ఎరువుల స్టాకు వివరాలను సేకరించారు. రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎరువుల లైసెన్ ్సను సస్పెన్ ్సలో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరివెంట కర్నూలు ఏడిఏ దస్తగిరిరెడ్డి, ఎమ్మిగనూరు ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి, మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ తదితరులు ఉన్నారు.



# వడ్డె ఓబన్న సేవలు మరవలేనివి

- వ్యవస్థాపక అధ్యక్షులు బాలనరసింహులు
- ఆత్మకూరు పట్టణంలో నూతన కమిటి ఎంపిక

**ఆత్మకూరు జూలై07, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్డెరులందరు ఐక్యమత్యంగా ఉండి తమ హాక్కుల సాధనకు కృషి చేయాలని ఆఖిల భారత వడ్డె ఓబన్న సేవసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాల నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఏకలవ్యనగర్‌లో నూతన కమిటిని ఏర్పాటు చేశారు. ముందుగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. అనంతరం ఆత్మకూరు ప్రాంతంలో పట్టణ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా చంద్రగిరి మల్లికార్జున, ఉపాధ్యాక్షులుగా చల్ల సుబయ్య, ఉపాధ్యాక్షులు గుంజి వెంకటరమణ, గుంజి రాజు, చంద్రగిరి దుర్గరాజులు, ప్రధాన కార్యదర్శి గుంజి నాగరాజు, ట్రెజరర్ సంపంగి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరి వల్లెపు మల్లికార్జున, సోషల్ మీడియా కార్యదర్శి సంపంగి ఆంజనేయులు, దేరంగుల శివ, సంపంగి శివ, వల్లెపు శ్రీహరిలను కార్యదర్శిలుగా నియమించడం జరిగిందని మీడియా ముందు వెల్లడించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వడ్డెరుల హక్కుల సాధనకు కృషి చేసి ఆది నుంచి వస్తున్న కుల వృత్తి నీర్వీర్యం అవుతుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. వృత్తిదారులకు పెన్షన్, మైనింగ్‌లో వడ్డెరులకు రిజర్వేషన్ కల్పించి రాష్ట్ర ప్రభుత్వం తమ హాక్కుల కోసం అన్ని విదాలుగా ఆదుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు బివిఎన్.రాజు, ఉపాధ్యాక్షులు సంపంగి శివకృష్ణ, తుంచపు చిన్న, ట్రెజరర్ వివి.సుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి మల్లికార్జున, ప్రచార కార్యదర్శి కేతన సురేష్, పట్టణ వడ్డెర కుల సంఘాల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు అండగా ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ - డాక్టర్ మన్సూర్‌బాష

: ముఖ్య అతిధిని అభినందిస్తున్న గౌరవ అధ్యక్షులు రేడియం నూర్



**ఆత్మకూరు జూలై07, ప్రభాతవార్త:** క్రీడాకారులకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వారి ప్రోత్సానికి ఆర్థిక స్థోమత అందించే విదంగా ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ సేవలు మరవలేనివి అని ప్రముఖ వైద్యులు మన్సుర్‌బాష పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్పోర ్ట్స క్లబ్ కార్యాలయంను సందర్శించారు. ముందుగా క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా గౌరవ అధ్యక్షులు రేడయిం నూర్‌లు మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ వైద్యులు మన్సుర్‌బాష మాట్లాడుతూ స్పోర్ట్స్ క్లబ్ ఆద్వర్యంలో మహిళల కోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ కేంద్రాని ఏర్పాటు చేయడం ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలు చేయడం మంచి శుభపరిణామని తెలిపారు. మహిళల కోసం ఉచితంగా కుట్టు మిషన్‌లు, బుట్లల అల్లికలు ఉలాన్ పనులు ఉచితంగా నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం గౌరవించదగ్గ విషయమన్నారు. రానున్న రోజులో స్పోర్ట్స్ క్లబ్‌కు తమ వంతు సహాయ సహకారలు అందించి పేద క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి గలినుంచి జాతీయ స్థాయి క్రీడలో అవకాశం కల్పించే విదంగా తమ సేవలు అందిస్తామని ప్రముఖ వైద్యులు మన్సుర్‌బాష తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి నాగూర్‌ఖాన్, మోమిన్ హుసేన్‌సాహెబ్, అంజుమాన్ ఏ ఖబరస్తాన్ కమిటి చైర్మన్ మోమిన్ ఇబ్రహీం కలిలుల్లా, మోటర్ షఫివుల్లా, బైరాపురం రహం తదితరులు పాల్గొన్నారు.